క్లుప్తంగా

16న ఇంకొల్లు మండల సర్వసభ్య సమావేశం

ఇంకొల్లు(చినగంజాం): మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 16వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ బండారు అనూష అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి. శ్రీనివాసరావు తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా కోరారు. అజెండాలోని అంశాలను సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

కొరమీను పెంపకం కోసం దరఖాస్తు చేసుకోండి

చినగంజాం: మండలంలో వెలుగు డీఆర్డీ ఆధ్వర్యంలో కొరమీను పెంపకానికి దరఖాస్తు చేసుకోవాలని డీపీఎం రవీంద్ర తెలిపారు. ఆక్వా సిస్టం పథకంలో రూ. 4.50 లక్షల విలువ కలిగిన దీనిలో 35 శాతం సబ్సిడీ, 10 శాతం లబ్ధిదారుని వాటా ఉంటుందని తెలిపారు. పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హత పొందేందుకు రిజిస్టర్ భూమి కలిగి ఉండాలని చెప్పారు. త్రీఫేజ్ కరెంటు.. బోరు ఉండాలని.. డ్వాక్రా గ్రూపు సభ్యులై ఉండాలని.. ఉపాధి హామీలో ఫామ్ పాండ్ పొందిన వారికి ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు చినగంజాం వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుబ్బారావుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అద్దంకి డిపో అభివృద్ధికి చర్యలు


మాట్లాడుతున్న బాపట్ల డీపీటీఓ సామ్రాజ్యం

అద్దంకి రూరల్: అద్దంకి ఆర్టీసీ డిపో అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు బాపట్ల డీపీటీవో సామ్రాజ్యం తెలిపారు. మంగళవారం స్థానిక డిపోను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ప్రాంగణాన్ని పరిశీలించారు. గ్యారేజ్‌లో పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు అందజేశారు. స్త్రీ శక్తి పథకంలో మహిళల ఉచిత ప్రయాణాలు బాగా పెరిగాయన్నారు. జిల్లాలో ఉన్న నాలుగు డిపో పరిధిలో 212 బస్సులు స్త్రీశక్తి పథకానికి వర్తిస్తాయని చెప్పారు. డిపో మేనేజర్ బి. రామ్మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ


జీవశాస్త్ర మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

అద్దంకి రూరల్: మండలంలోని చక్రాయపాలెం ఉన్నత పాఠశాలలో పదో తరతగతి చదువుతున్న విద్యార్థులకు జీవశాస్త్ర మెటీరియల్‌ను జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు వంకాయపాటి ప్రమీలరాణి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మెటీరియల్ వినియోగించుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రధానోధ్యాయుడు, ఉపాధ్యాయులు వీరాంజనేయులు, అంకారావు, షవషుద్దీన్, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, రామ్మోహన రెడ్డి పాల్గొన్నారు.

అనధికార చేపల చెరువులపై చర్యలు


అధికారులతో సమీక్షిస్తున్న ప్రత్యేక అధికారి

అద్దంకి రూరల్: అద్దంకి, కొరిశపాడు మండలాల్లో అనధికార చేపల చెరువులపై చర్యలు చేపట్టాలని గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి సీహెచ్ విజయజ్యోతి కుమారి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం అధికారులతో ఆమె సమీక్షించారు. అనధికార చెరువుల అధికారులు పర్యటించాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పంటలు రక్షించుకోండి

బల్లికురవ: వర్షాభావ పరిస్థితులతో ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తి, కంది, జూట్, కూరగాయాల పంటలు బెట్టకు వచ్చాయని రక్షించుకోవాలని వ్యవసాయాధికారి వి. శ్రీనివాసరావు కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొణిదెన, కె. రాజుపాలెం గ్రామాల్లో సాగులో ఉన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. జింక్, బోరాన్, మెగ్నీషియం, ఇనుము, పోషకాలతోపాటు సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. రైతులు వేసవి కాలంలో భూసార పరీక్షలతో పాటు పంటమార్పిడి విధానాన్ని అవలంబించాలన్నారు.

యూరియాపై ఆందోళన వద్దు

ఇంకొల్లు(చినగంజాం): యూరియాపై రైతులు ఆందోళన చెందవద్దని పర్చూరు వ్యవసాయ సంచాలకులు జీబీ ప్రవీణ అన్నారు. మండలంలోని పావులూరు, నక్కలవారిపాలెంలో మంగళవారం మాట్లాడారు. నాణ్యత కలిగిన పొగాకును కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్ళాలని నాణ్యత లేని పొగాకును తీసుకొని వెళితే కొనుగోలు చేస్తామని తెలిపారు. రబీ సీజన్‌లో పొగాకు వేసుకోవద్దని ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, జొన్నపంట వేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయాధికారి ఎస్. మేరిమ్మ శనగపైరులో వచ్చు ఎండు తెగులును నివారణ గురించి తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ధీరజ్, నక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.


బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున, కరణం వెంకటేష్‌బాబు



ఆర్డీఓ కార్యాలయానికి ర్యాలీగా వస్తున్న పార్టీ నాయకులు



నినాదాలు చేస్తున్న పార్టీ

రైతన్న కన్నీరు రాష్ట్రానికి చేటు

- యూరియా, ఎరువుల కొరతను నివారించాలి
- బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- వైఎస్సార్ సీపీ పిలుపుతో అన్నదాత పోరు విజయవంతం
- అన్నదాతకు అండగా ఉంటామన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున
- రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని కరణం వెంకటేష్ డిమాండ్
- అన్నదాత పోరులో పాల్గొన్న చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గ పార్టీ శ్రేణులు, రైతులు


ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున, చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు, తదితరులు


రోప్‌లతో పార్టీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

చీరాల అర్బన్:

అన్నదాతలు ఎరువులు కోసం పడుతున్న కష్టాలను రైతు గొంతుకగా వైఎస్సార్ సీపీ మంగళవారం చేపట్టిన ‘అన్నదాత పోరు’ కార్యక్రమానికి రైతన్నలు పోటెత్తారు. పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులు, రైతులు కదం తొక్కారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు, నాయకులు స్థానిక ముక్కోణం పార్కు సెంటర్‌లోని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ నరాం విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం రైతులకు బాసటగా చీరాల ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడుకు వినతిపత్రం అందించారు.

ఉద్యమాలు తప్పవు

అన్నదాతలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మేరుగు నాగార్జున భరోసా ఇచ్చారు. దేశానికి వెన్నుముక రైతు అని, అటువంటి అన్నదాతతో కూటమి ప్రభుత్వం కన్నీరు పెట్టిస్తోందన్నారు. పంటల సాగు కాలానికి సరిపడా ఎరువులు, యూరియా సకాలంలో అందించకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవని.. రైతును రోడ్డుక్కించిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. గత ప్రభుత్వంలో విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసిన మాదిరిగా కూటమి ప్రభుత్వం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ అక్రమాలకు తెరలేపుతుందని విమర్శించారు. యూరియా బస్తాలను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు రైతు భరోసా కేంద్రాల ద్వారానే విక్రయించాలని, అందుకు ఇ–క్రాప్ తప్పనిసరి చేశారన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను కష్టపెడితే పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.

ఆర్‌బీకేలు నిర్వీర్యం

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో రైతులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎరువులు కోసం రైతులు రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆర్‌బీకేల ద్వారా అన్ని వ్యవసాయ సేవలు రైతులకు సక్రమంగా అందేవన్నారు. ఆర్‌బీకేలను నిర్వీర్యం చేసి ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అమ్ముకోవడం కోసమే ఎరువుల కొరత సృష్టిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా అన్నదాతలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ధ్వజమెత్తారు. అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామన్న డబ్బులు కూడా రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వలేదన్నారు.

అనుమతులు లేవంటూ ఆంక్షలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమాన్ని ఆంక్షల పేరుతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉందని, ఎటువంటి ర్యాలీలు చేయరాదంటూ అనుమతులు నిరాకరించారు. అయితే పార్టీ కార్యక్రమంలా కాకుండా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుతానికి కనువిప్పు కలిగేలా అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య నాయకులును కార్యక్రమానికి వెళ్ళవద్దంటూ ముందుస్తుగానే పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. రైతుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఆంక్షలు విధించడం ఏమిటని పార్టీ నాయకులు పేర్కొన్నారు. చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ఎక్కువ సంఖ్యలో బందోబస్తు నిర్వహించారు. ర్యాలీగా వచ్చిన పార్టీ నాయకులను ఆర్డీఓ కార్యాలయానికి వెళ్ళనీయకుండా బారికేట్లు, రోప్‌లను అడ్డుపెట్టారు. వినతిపత్రం అందించేందుకు 15 మందికే అనుమతులు ఇచ్చి మిగిలిన వారిని బయటనే నిలిపివేశారు. పోలీసు ఆంక్షలు విధించినా వైఎస్సార్ సీపీ పిలుపు మేరకు చేపట్టిన అన్నదాత పోరులో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పార్టీ పర్చూరు, చీరాల నియోజకవర్గాల పరిశీలకులు మోదుగుల బసవపున్నా రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేటి వెంకటప్రసాద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గవిని శ్రీనివాసరావు, దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాసిమళ్ళ వాసు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అంజనీప్రసాద్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు కోడూరి ప్రసాద్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు గోసాల అశోక్, చీరాల రైతు విభాగం అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ రాజు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కా అద్దంకి రెడ్డి, వేటపాలెం మండల అధ్యక్షుడు సాధు రాఘవ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రమేష్, ఆసాది అంకాలరెడ్డి, బ్రిటా శ్రీనివాసరావు, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, ఎస్టీ సెల్ నాయకులు ఎస్.రాజ్‌కుమార్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాత పోరుకు తరలిన నేతలు


అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గొన్న పర్చూరు నాయకులు


చీరాల రైతు పోరు కార్యక్రమంలో పాల్గొన్న మార్టూరు నాయకులు

అద్దంకి: వైఎస్సార్ సీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చీరాలలో మంగళవారం నిర్వహించిన ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ నేతలు హాజరయ్యారు. వీరంతా నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి ఆదేశాలతో నేతలు పానెం నరసింహారెడ్డి, పానెం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఈదా శ్రీనివాసరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గునుపూడి రఘురామ గుప్తా, కొరిశపాడు మండల కన్వీనర్ పాలపర్తి శ్రీధర్, సంతమాగులూరు మండల కన్వీనర్ పూట్ల నాగేశ్వరరావు, బల్లికురవ మండల కన్వీనర్ దేవినేని కృష్ణబాబు, వివిధ హోదాల్లో ఉన్న ఐదు మండలాల నాయకులు గోలి రమణబాబు, మురహరి యాదవ్, విప్పర్ల వెంకటేశ్వర్లు, జడా విజయ్‌బాబు, మహబూబ్ బాషా, రాజ్‌కుమార్, శేఖర్, ఊడత్తు సురేష్, బల్లికురవ నాయకులు మేడగం శ్రీనివాసరెడ్డి, మక్కెన రవిబాబు, ఆరుమళ్ల సతీశ్, ప్రత్తిపాటి అక్కయ్య, సంతమాగులూరుకు చెందిన సురేంద్ర, వెంకయ్య, చెన్నారెడ్డి, పిచ్చిరెడ్డి, వెంకట్రావు, బాషా, కొరిశపాడు మండలం నుంచి నాగబాబు, వేణు, ఎస్. అశోక్‌తోపాటు ఐదు మండలాల్లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు వందల సంఖ్యలో తరలి వెళ్లారు.

మార్టూరు: రైతు పోరు కార్యక్రమానికి మంగళవారం మార్టూరు నుంచి పార్టీ నాయకులు చీరాలకు తరలి వెళ్లారు. పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉప్పలపాటి అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు పఠాన్ కాలేషా వలి, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు అట్లూరి వెంకయ్య, మండల ఉపాధ్యక్షుడు ఖాదర్ బాషా, మైలా నాగేశ్వరరావు, తమ్ములూరి సురేష్, రావెళ్ళ అంజిబాబు, మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు(చినగంజాం): ఎరువుల బ్లాక్ మార్కెట్ తీరుకు నిరసనగా చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి పర్చూరు రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం భారీగా చీరాల తరలి వెళ్లారు. వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలెపోగు రాంబాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మాచవరపు రాంబాబు, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్, నియోజక వర్గ పంచాయతీరాజ్ అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, యువజన విభాగం కార్యదర్శి ఉప్పలపాటి అనిల్ చౌదరి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొల్లాటి ఏడుకొండలు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బిల్లాలి డేవిడ్, పర్చూరు సర్పంచ్ మల్లా శ్రీనివాసరావు, అంజమ్మ, ముప్పాళ్ళరాఘవయ్య, కొల్లా శ్రీహరి, శేషగిరిరావు, జెట్టి పూర్ణ చంద్ర రావు, కట్టా రత్నరాజు, యర్రం సుబ్బారెడ్డి, దాసరి వెంకట్రావు, కంచనపల్లి రమేష్,. యర్రాకుల రామకృష్ణ, జి. కోటేశ్వరరావు, అడ్డగడ సుబ్బారాయుడు, గద్దె జాన్, ఇస్సాక్, మువ్వా వసంత రావు, తాతపూడి పూర్ణ, జంగా వంశీ, బుల్లా బ్బాయ్, మార్టూరు మండలం నుంచి పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా, ఎస్సీ సెల్ కార్యదర్శి అట్లూరి వెంకయ్య, సీనియర్ నాయకులు మైలా చిన నాగేశ్వరరావు, తమ్మలూరి సురేష్, రావెళ్ళ అంజిబాబు, బీసీ నాయకులు మార్కండేయులు, యద్దనపూడి మండలం నుంచి మువ్వల రాంబాబు, దొడ్డా రవి, కనుబొద్ది వీరారెడ్డి, నల్లపనేని లక్ష్మయ్య, వేణు, ఎం రాంబాబు, పులగం చందు, ఎస్. వందనం, కె. నాగేశ్వరరావు, చినగంజాం మండల పార్టీ అధ్యక్షుడు మున్నం నాగేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాదర్తి ప్రకాష్, కేవీ సుబ్బారావు చౌదరి, దానియేలు, ఇంకొల్లు మండలం నుంచి షంషుద్దీన్, సయ్యద్ సుభాని, తన్నీరు సూరిబాబు, జయరామిరెడ్డి, తలకాయల కోటి, చంద్రారెడ్డి, చిట్టిబాబు, ఆర్. ప్రవీణ్, శివాజీ, ముప్పవరపు శ్రీరాములు, కారంచేడు మండలం నుండి యార్లగడ్డ శ్రీకాంత్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిని పరామర్శించిన కరణం


బాలుని పరామర్శిస్తున్న కరణం వెంకటేష్

సంతమాగులూరు(అద్దంకి): అనారోగ్యంతో బాధపడుతున్న బాలుని కుటుంబాన్ని చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కరణం వెంకటేష్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని గురిజేపల్లి గ్రామానికి చెందిన మండల వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ పెరుమాళ్ల రాజు కుమారుడు వ్యాధి నిరోధక శక్తి లేక అనారోగ్యం బారినపడ్డాడు. ఇప్పటికీ ఆ బాలునికి రూ.50 లక్షల వరకు వెచ్చించారు. ఈ విషయం తెలుసుకున్న వెంకటేష్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించాడు. వ్యాధి వివరాలు అడిగి తెలుసుకున్నాడు. మండల కన్వీనర్ పూట్ల నాగేశ్వరరావు, నాయకులు చెన్నారెడ్డి, నాని, చిరంజీవి, రంగయ్య తదితరులున్నారు.

సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏఓ సుబ్బారెడ్డి

జె.పంగులూరు: సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి పెట్టుబడులు తగ్గించుకొని, మంచి దిగుబడులు సాధించవచ్చని ఏఓ సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండమంజులూరు, కోటపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పాల్గొని మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని, పంట నమోదు వలన కలిగే ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేశారు. పొలం కౌలు తీసుకొన్న రైతు తప్పనిసరిగా కౌలు కార్డులు పొందాలని తెలిపారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సమగ్ర ఎరువులు యాజమాన్య అంటే, ఒక పంటకు అవసరమైన పోషకాలను సమర్థవంతంగా అందించడానికి సేంద్రియ, జీవ, రసాయన ఎరువుల కలయికను ఉపయోగించి పద్ధతిని దీని లక్ష్యం నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏలు పవిత్ర, రోజి, రైతులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల అందజేత


విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాత వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు

చినగంజాం: మండలంలోని అడివీధిపాలెం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు పర్చూరు మండలం నూతలపాడు గ్రామానికి చెందిన దాత చిమట వెంకటేశ్వర్లు మంగళవారం నోటు పుస్తకాలు పంపిణీ చేసి తన దాతృత్వం చాటుకున్నారు. పేదవాడైనప్పటికీ తనకున్న దానిలో సంతృప్తి పడుతూ విద్యార్థులకు సేవచేయాలనే కోరికతో గ్రామ గ్రామాలకు తిరుగుతూ పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం, విద్యార్థుల విద్యాభివృద్ధిలో పాలుపంచుకోవడం గొప్ప విషయమని ఉపాధ్యాయులు దాత వెంకటేశ్వర్లును కొనియాడారు. హెచ్ఎం సింగోతు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సీహెచ్ వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, వై.రామాంజనేయులు, భవానీ కుమారి పాల్గొన్నారు.

నీటి తీరువా వసూళ్లు వేగవంతం చేయాలి

చీరాల టౌన్: గ్రామాల్లో ఉన్న పంట పొలాలకు సంబంధించిన నీటి తీరువా వసూళ్లను నెలాఖరు కల్లా పూర్తి చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలోగా విచారించి పరిష్కరించాలని తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణ సూచించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ, పట్టణ రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలు, సచివాలయాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించి నీటి తీరువా రూ.45 లక్షలు వసూళ్లు లక్ష్యంగా గ్రామ రెవెన్యూ అధికారులు పనులు చేయాలన్నారు. రైతుల నుంచి విధిగా నీటి తీరువాను వీఆర్వోలు సక్రమంగా వసూళ్లు చేసి నగదును బ్యాంకులో జమ చేయాలన్నారు. అలానే ప్రజలకు సత్వరంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో, సచివాలయాల్లో పనిచేసే వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు అర్జీలను త్వరగా విచారించాలన్నారు. అక్రమంగా ఇసుకను తరలించే వారి వాహనాలు సీజ్ చేయాలన్నారు. వీఆర్వోలు ప్రజలకు జవాబుదారీతనంగా రెవెన్యూ ఉద్యోగులు పనిచేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహించిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఎక్కడా కూడా అనధికార లే అవుట్లు వేయకుండా కట్టడి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సుశీల, మండల సర్వేయర్ బసవాచారి, వీఆర్వోలున్నారు.

ఇ- క్రాప్ నమోదు చేయించుకోండి

చీరాల రూరల్: వరి సాగుచేసే ప్రతి రైతు ఈ ఖరీఫ్ సీజన్‌లో తమ పంటలను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని చీరాల వ్యవసాయ సహాయ సంచాలకులు రత్నకుమారి అన్నారు. చీరాల నగర్, కొత్తపాలెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి. నిర్మలదేవి, ఏఈవో రుద్రాంబ, మనీష, రైతులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ప్రసవాలు సురక్షితం

కారంచేడు: ప్రతి గర్భిణి ప్రసవానికి తప్పకుండా ఆసుపత్రికి హాజరయ్యేలా వారిలో చైతన్యం కల్పిస్తున్నామని కారంచేడు పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ గోరంట్ల సురేష్‌బాబు, డాక్టర్ పృథ్వీరాజ్ అన్నారు. మంగళవారం కారంచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) ద్వారా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

21 నుంచే దసరా సెలవులు ఇవ్వాలి

జె.పంగులూరు: ఈ నెల 21 నుంచే దసరా సెలవులు ఇవ్వాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జేవీఆర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22 నుంచి దేవీ సరనవరాత్రులు ప్రారంభం అవుతాయన్నారు. దసరా సెలవలు మహాలయ అమావాస్య ప్రారంభ నుంచి ఇవ్వాలని ఏపీటీఎఫ్ తరపున డిమాండ్ చేశారు. పాఠశాలకు అకడమిక్ కాలెండర్‌లో భాగంగా ప్రతి సంత్సరం దసరా సెవులు మహాలయ అమావాస్య ప్రారంభం తేదీ నుంచే ఇస్తున్నారన్నారు. నవరాత్రులు ప్రారంభం నుంచే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అద్దంకిలో విధులు బహిష్కరణ

అద్దంకి రూరల్: ఒంగోలులో బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాదిపై అక్రమ కేసులు బనాయించటంపై మంగళవారం అద్దంకి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులపై అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు.

పండ్ల తోటల పెంపకం సద్వినియోగం చేసుకోండి

చీరాల టౌన్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం దాసు మంగళవారం తెలిపారు. పండ్ల తోటల పెంపకానికి కావాల్సిన సమాచారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఫీల్డు అసిస్టెంట్ల వద్ద ఉందని గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సన్నకార రైతులు, ఎస్సీ, ఎస్టీలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పండ్లతోటల పెంపకంలో మామిడి, సపోట, జామ, సీతాఫలం, జీడిమామిడి పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. పండ్ల తోటల పెంపకాలు చేయాలనుకునే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డ్, బ్యాంకు ఖాతా నకళ్లతో ఏఆర్ఈజీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని ఏపీవో దాసు సూచించారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరం

చీరాల టౌన్: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు గ్రామస్తులకు సూచించారు. మంగళవారం రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుల్లో పేరుకున్న చెత్తకుప్పలను, చిల్లచెట్లను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పంపిణీ చేసిన డస్ట్ బిన్లను వినియోగించుకుని తడిచెత్త, పొడిచెత్తను బుట్టలలో వేర్వేరుగా నిల్వచేసి పారిశుద్ధ్య కార్మికులకు చెత్త బుట్టలను అందించాలన్నారు. జనావాసాల మధ్య చెత్త కుప్పలను నిల్వ చేయకూడదన్నారు. సెక్రటరీ వెంట పంచాయతీ సిబ్బంది, కార్మికులున్నారు.